# దేవుని ఆత్మవరాలను జ్ఞాపకం చేసుకొండి

ఆత్మవరాలను ఉపయోగించడానికి అవసరమైన మార్గదర్శక సూత్రాలు, పౌలు–తిమోతి నాయకుల శిక్షణ S6a పాఠంలో వివరించబడ్డాయి. మీరిప్పటి వరకు ఆ పాఠం చదవనట్టయితే, దయచేసి ఇప్పుడు చదవండి.

**1. ఆత్మవరాలను వివరించే వాక్యభాగాలను పరిశీలించండి.**



క్రైస్తవ విశ్వాసులందరూ ఒకరికొకరు పరిచర్య చేసుకోగలుగునట్లు దేవుడు అందరికీ ప్రత్యేకమైన సామర్థ్యాల నిస్తాడని క్రొత్త నిబంధన ఉత్తరాలు స్పష్టం చేస్తాయి. అటువంటి కొందరు వ్యక్తులను దేవుడు సంఘాలకు బహుమానాలుగా ఇస్తాడు.

**1 పేతురు 4:10 & 11లో** దేవుడు విశ్వాసులకిచ్చే రెండు రకాల ఆత్మవరాలేమిటో తెలుకొండి.

"దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహనిర్వాహకులైయుండి, యొక్కొకడు కృపావరము పొందిన కొలది యొకనికొకడు ఉపచారము చేయుడి. ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధించవలెను; ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక. ఆమేన్."

*(పేతురు పేర్కొన్న రెండు రకాల ఆత్మవరాలు ఏవంటే :*

*1. **బోధనా వరం** (దేవుని సత్యాన్ని ఇతరులకు చెప్పడం)*

*2. **పరిచర్య వరం** (దేవుని ప్రేమను ఇతరులకు చూపడం)*

**ఎఫెసి 4:11–13లోని** వాక్యం విశ్వాసులను వేరువేరు పరిచర్యలకు సన్నద్ధం చేయడానికి దేవుడు సంఘాలకు వ్యక్తులనిస్తాడని వివరిస్తుంది. వివిధ తలాంతుల కలిగిన ఐదు రకాల వ్యక్తులను గూర్చి ఎఫెసి 4:13లో వ్రాయబడింది. "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయనకొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను."

*(జవాబు : ఆ ఐదు రకాల వ్యక్తులు క్రింద పేర్కొనబడ్డారు)*

1. **అపోస్తలులు** (సంఘాలను స్థాపించేవారు)
2. **ప్రవక్తలు** (దేవుని సత్యాన్ని బోధించేవారు)
3. **సువార్తికులు** (సువార్తను ప్రకటించేవారు)
4. **కాపరులు** (సంఘాలను సంరక్షించి నడిపించేవారు)
5. **బోధకులు** (ఇతరులు దేవుని ఆజ్ఞలకు లోబడడానికి సహాయపడేవారు)

సరియైన దృక్పథంతో ఇతరులకు పరిచర్య చేయడానికి విశ్వాసులు ఆత్మవరాలను కలిగి ఉన్నారని రోమా 12 బోధిస్తుంది. కొంత మంది విశ్వాసులకున్న ఆత్మవరాలను గూర్చి ఏడు ఉదాహరణలు **రోమా.12:6–8**లో చూడండి.

"మన కనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణముచొప్పున ప్రవచింతము; పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పనికలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను."

*(జవాబు : ఆ ఏడు రకాల వరాలు క్రింద ఇవ్వబడ్డాయి)*

1. **ప్రవచనం** (1కొరింథి.14:3 మరియు 24లో సూచించబడినట్టుగా దేవుని సత్యాన్ని ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం)
2. **పరిచర్య** (1కొరింథి.12:28లో సహాయాలు అని వ్రాయబడింది)
3. **బోధన** (విశ్వాసులు ఒకరికొకరు పరిచర్య చేసుకొనేలా సిద్ధపర్చడం)
4. **హెచ్చరించుట** (ప్రోత్సహించి బుద్ధిచెప్పుట)
5. **దాతృత్వంతో ఇవ్వడం.**
6. **శ్రద్ధతో కూడిన నడిపింపు** (సహవాసాలను లేదా పరిచర్యలను ప్రారంభించడం లేదా పర్యవేక్షించడం మరియు విశ్వాసులు ఐకమత్యంతో కలిసి పనిచేసేలా చూడడం.
7. **దయగల పనులు** : సంతోషంగాచేసే పనులు.

వివిధ వరాలను పరస్పర సహకారంతో ఒక్క శరీరంలా ఎలా వాడుకోవాలో **1 కొరింథి.12** తెలియజేస్తుంది.

**1 కొరింథి.12:8–10 మరియు 28లో** పైన పేర్కొనబడని మరికొన్ని వరాలున్నాయి.

“ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధివాక్యమును, మరియొకనికి ఆ ఆత్మననుసరించిన జ్ఞాన వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచు వరములను మరియొకనికి అద్భుతకార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ భాషలును, మరియొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నవి.” *(1 కొరింథి.12:8–10);*

“మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపోస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటుపిమ్మట కొందరిని అద్భుతములు చేయువారిని గాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపావరములు గలవారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయువారినిగాను, కొందరిని నానా భాషలు మాటలాడువారినిగాను నియమించెను.” *(1 కొరింథి.12:28)*

*(1 కొరింథి.12లోని ఇతర ఆత్మ వరాలు మరియు ప్రవచనాత్మకవరాలు ఇవి :*

**జ్ఞానంగల మాటలు** (దేవుని సత్యాన్ని అన్వయించుకోవడానికి ఇతరులకు సహాయపడడం)

**బుద్ధిగల మాటలు** (దేవుని సత్యాన్ని గ్రహించడానికి ఇతరులకు సహాయపడడం)

**భాషలలో మాట్లాడడం** (ప్రార్థించడం, పాడడం, ప్రవచించడం మరియు తెలియని భాషలలో మాట్లాడడం)

**భాషలకు అర్థం చెప్పడం** (ఇతరులు తమకు తెలియకుండానే మాట్లాడిన భాషలకు అర్థాలు చెప్పడం)

1 కొరింథి.12లో వ్రాయబడిన ఇతర ఆత్మవరాలు పరిచర్య వరాలు :

**విశ్వాసం** (దేవుడు తన వాగ్దానాలను నెరవేరుస్తాడన్న బలమైన నమ్మకం)

**స్వస్థత** (అనారోగ్యంగా ఉన్న వారిని స్వస్థపర్చమని దేవున్ని ప్రార్థించడం)

**అద్భుతాలు** (ప్రజలకు ఏది అవసరమైయున్నదో వాటిని దేవుడు ఇచ్చునట్లు ప్రార్థించుట)

**ఆత్మల వివేచన** (దురాత్మలను మరియు అవి పుట్టించే మోసకరమైన ఆత్మీయ దృక్పథాలను గుర్తించడం)

**పరిపాలన లేదా నిర్వహణ** (వివిధ కార్యాలను నిర్వహించడం మరియు విభిన్న విషయాలను సమన్వయపర్చడం))

బోధన మరియు పరిచర్య వరాలలో కొన్ని అసాధారణమైనవి. అవి దేవుని శక్తికి గుర్తులుగా నిలిచి, ఆయనను నమ్మడానికి సహాయం చేస్తాయి. అటువంటి వరాలలో, భాషలతో మాట్లాడడం (1 కొరింథి.14:22) భాషలకు అర్థం

చెప్పడం, స్వస్థత మరియు వివిధ అద్భుతాలుచేసే వరాలు ఉన్నాయి.

క్రొత్త నిబంధనలో ఆత్మవరాలుగా వాటిని పేర్కొనకపోయినప్పటికీ కొంత మంది బోధకులు క్రింద ఇవ్వబడిన వాటిని కూడా ఆత్మవరాలుగా పరిగణిస్తారు.

**పరివ్రాజకత్వం** (పవిత్రత, వివాహానికి దూరంగా ఉండడం మత్తయి 19:10)

**వివాహం** (1కొరింథి. 7:7)

**ఆతిథ్యం** (రోమా. 12:13)

**హతసాక్షులు కావడం** (సువార్త కొరకు మరణించే కృపపొందడం ప్రకటన 20:4)

చివరగా దేవుని ఆత్మవరాలను 3 రకాలుగా వర్గీకరించవచ్చు.

విశ్వాసులు దేవుని వాక్యాన్ని చెప్పడానికి సహాయంచేసే వరాలు.

విశ్వాసులు దేవుని నుండి బలం పొంది పరచర్య చేయడానికి సహాయంచేసే వరాలు.

దేవుని అద్భుతమైన శక్తిని ప్రత్యక్షపర్చి, ప్రజలు ఆయనను విశ్వసించడానికి సహాయంచేసే సూచక వరాలు.

**పరీక్ష :** క్రింద ఇవ్వబడిన వరాలు పై మూడు రకాలలో దేనికి చెందుతాయి?

**1. బోధించడం**

**2. దయచూపించడం**

**3. సహాయం చేయడం**

**4. హెచ్చరించి ప్రోత్సహించడం**

**5. భాషలలో మాట్లాడడం**

**6. ఆతిథ్యం**

*(జవాబులు: 1. బోధనావరం 2. పరిచర్యవరం 3. పరిచర్యవరం 4. భోదన 5. సూచకవరం (1కొరింథి. 14:22). 6. పరిచర్యవరం)*

కొన్ని అసాధారణ పరిస్థితులలో ఉత్పన్నమైన ప్రత్యేక అవసరాలను బట్టి తన వాక్యంలో పేర్కొనబడిన ఆత్మవరాలు మాత్రమే కాకుండా పేర్కొనబడని ఇతర వరాలను కూడా దేవుడు ఇవ్వవచ్చు.

**2. ఆత్మవరాలను గూర్చి సాధారణంగా ఎదురయ్యే ప్రశ్నలకు జవాబివ్వడానికి సిద్ధపడండి.**

క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు మీ బైబిల్‌లో జవాబులు కనుగొనండి :

| **సాధారణ ప్రశ్నలు మరియు తప్పు అభిప్రాయాలు** | **జవాబుదొరికే వాక్యభాగాలు** |
|---|---|
| ప్రతి విశ్వాసికీ దేవుడిచ్చే ఆత్మవరముంటుందా? | రోమా 12:6 |
| ఒక విశ్వాసికి ఒకటికన్నా ఎక్కువ ఆత్మవారలుండ వచ్చా? | అ॥కా॥ 6:3, 8&10 |
| ఒక విశ్వాసికి ఏ వరమివ్వాలో దేవుడే విధంగా నిర్ణయిస్తాడు? | 1 కొరంథి 12:11 |
| కొరింథీయులకు పత్రిక వ్రాసిన అపొస్తలుడైన పౌలు ప్రతి విశ్వాసి భాషలలో మాట్లాడాలని కోరాడా? | 1 కొరింథి 12:30 |
| పైన పేర్కొనబడిన వరాలలో లేదా సుగుణాలలో పెద్దలకుండవల్సినవేవి? | 1 తిమోతి 3:2 |
| సంఘ పరిచారకులు వాక్యానుసారమైన తమ బాధ్యతలను నెరవేర్చాలంటే వారికుండవల్సిన వరాలేవి? | అ॥కా॥ 6:1-6 |

| | |
|---|---|
| మనం మరింత మెరుగైన ఆత్మవరాలను పొందడానికి ప్రయత్నించాలా? | 1 కొరింథీ 12:31 |
| కొరింథి సంఘంలోని విశ్వాసులు "గొప్ప" ఆత్మ వరాలలో వేటిని ఉపయోగించాలని పౌలు కోరాడు? | 1 కొరింథీ 14:1-4 |
| క్రొత్త నిబంధనలో ప్రవచనం యొక్క మూడు ఉద్దేశాలేమిటి? | 1 కొరింథీ 14:3 |
| ఆత్మ వరాలన్నింటికన్నా ఏది అత్యంత ప్రాముఖ్యమైంది? | 1 కొరింథీ 13 |

*(జవాబులు : 1=అవును; 2=అవును; 3=తన పరిశుద్ధాత్మ ద్వారా; 4=కాదు; 5=ఆతిథ్యం మరియు బోధన; 6=పరిచర్య లేదా సహాయం; 7=అవును; 8=ప్రవచనం-క్షేమాభివృద్ధి, హెచ్చరిక మరియు ఆదరణ కలిగేచేది; 9=బలపర్చి క్షేమాభివృద్ధి కలిగించి, హెచ్చరికచేసి, ఆదరణ కలిగించేది; 10=ప్రేమ)*

**3. వివిధ ఆత్మవరాల యొక్క నిర్ధిష్టమైన ఉద్ధేశాలను నెరవేర్చడానికి ప్రయత్నించండి.**

దేవుడు విశ్వాసులందరికీ ఆత్మవరాలనిస్తాడు తమకున్న ఆత్మవరాలేమిటో విశ్వాసులకు తప్పకుండా తెలిసి ఉండాల్సిన అసరంలేదు. కాని విశ్వాసులందరు ప్రేమతో ఒకరికొకరు పరిచర్యచేసకోవడం మాత్రం అత్యవసరం. (రోమా. 12వ అధ్యాయం) కొంత మంది విశ్వాసులు సంఘాలలో శిక్షణ నిచ్చేవారుగా ఉంటారు. కొంత మంది దేవుని వాక్యాన్ని ప్రభావవంతంగా బోధించగలిగితే మరికొందరు ప్రజల అవసరాలను తీర్చేపరచర్య చేస్తారు. మరికొందరు అద్భుతకార్యాలు చేస్తారు.

ఎ. ప్రతి విధమైన వరానికి ఒక ఉద్ధేశముంటుంది.

***మాట్లాడే వరాలు*** (ప్రవచనం) ప్రజలు దేవున్ని నమ్మిలోబడేలా చేయడానికి సహాయపడేలా దేవుని సత్యాన్ని బోధించడం.

**బోధించడం:** దేవుని వాక్యానికి ఏ విధంగా లోబడాలో బోధకులు వివరిస్తారు.

**ప్రోత్సాహించే ఉపదేశం :** ప్రజలను ప్రోత్సాహించి, బలపర్చి అభివృద్ధి పొందేలా చేయడం.

**విశ్వాసం:** ఈ వరం కలిగినవారు, తమ సంఘం ఏం చేయడంలో దేవుడు తోడ్పడతాడో ముందుగానే దర్శించడానికి మరియు నమ్మడానికి ఇతరులను ప్రోత్సాహిస్తూ ముందుకు నడిపిస్తారు.

***సేవచేసే వరాలు*** (పరిచర్య) దేవుని బలంతో ప్రజలకు దయ చూపించడానికి

**ఇచ్చుట :** ధారాళంగా ఇచ్చేవారు ఇతరుల అవసరాలు తీరుస్తారు.

**నాయకత్వం మరియు నిర్వహణ:** ప్రజలు కలిసి పని చేయడానికి నాయకులు సహాయం చేస్తారు.

**దయ చూపించడం:** దయగల వారు ఇతరుల అవసరాలను ఆచరణీయ విధానంలో తీరుస్తారు.

***సూచక క్రియలుచేసే వరం*** సూచక క్రియలు లేదా అద్భుతాలు దేవుని శక్తిని ప్రజలకు బయలుపర్చి వారు నమ్మడానికి సహాయం చేస్తాయి.

**ఆత్మల వివేచన :** ఈ వరం కలిగినవారు సత్యాన్ని మరియు అసత్యాన్ని గుర్తించగలుగుతారు.

**స్వస్థత వరం :** స్వస్థపర్చే వరం గలవారు ప్రజలకు శారీరక మరియు మానసిక స్వస్థత కలిగిస్తారు.

**భాషలలో మాట్లాడడం** మరియు **భాషలకు అర్థం చెప్పడం** కొంతమంది తమకు తెలియని భాషలో మాట్లాడుతారు. మరియు ప్రార్థన చేస్తారు. ఒకవేళ వారు ఒక గుంపుతో మాట్లాడితే మరికొందరు సందేశాన్ని ఆ ప్రజలకు తెలిసిన భాషలోకి అనువర్తిస్తారు.

**ప్రవచనం :** ప్రవచనమనేది మాట్లాడే వరమే అయినా, విశ్వాసులకు అది ఒక సూచన (1 కొరింథీ 12:22).

బి. **ఆత్మవరం కలిగిన ప్రతి వ్యక్తి చేయవల్సిన పని ఉంటుంది.**

**మాట్లాడేవారు**

**ప్రవక్తలు :** ప్రజలను విశ్వాసంలోకి నడిపించగలిగిన సందేశాలను వారు ప్రకటిస్తారు.

**సువార్తికులు :** సువార్తికులు యేసును గూర్చిన సువార్తను ప్రకటిస్తారు.

**బోధకులు :** యేసు ఆజ్ఞలకు ఏ విధంగా లోబడాలో బోధకులు ఉపదేశిస్తారు.

**సేవచేసేవారు**

**అపొస్తలులు :** క్రొత్త సంఘాలను స్థాపించడానికి మరియు వారి నాయకులకు శిక్షణనివ్వడానికి అపొస్తలులు పంపబడతారు.

**కాపరులు :** కాపరులు సంఘాలను, సహవాసాలను నడిపించి ఆత్మీయ ఆహారాన్నిస్తారు.

సి. ప్రతి విశ్వాసి తనకున్న ఆత్మవరాలను ఉపయోగించడానికి నాయకులు సహాయం చేస్తారు.

చిన్నచిన్న సహవాసాలలో విశ్వాసులు ఒకరికొకరు పరిచర్యచేసినప్పుడు వారికున్న ఆత్మవరాలు బయటపడతాయి. ఇతరులు వాటిని గుర్తిస్తారు. క్రొత్త విశ్వాసులు సేవచేస్తే వారినాటంకపరచకండి.

విశ్వాసులందరూ ఒకరికొకరు పరిచర్య చేసుకోవడంలో తమ ఆత్మవరాలను ఉపయోగించే అవకాశాలు కల్పించండి. ఇది చిన్నచిన్న సహవాసాలతో చక్కగా వీలవుతుంది. మంచి వక్తలుచేసే బోధను కేవలం వింటూ కూర్చోవడం ద్వారా పరిశుద్ధాత్ముని పనిని పరిమితం చేయకు.

తమ ఆత్మవరాలను ఉపయోగించేటప్పుడు ప్రజల పట్ల ప్రేమతో ఉపయోగించడం ముఖ్యమని విశ్వాసులకు పదేపదే చెప్పండి. విశ్వాసులు ప్రేమలేనివారు మరియు కోపిష్టివారైతే వారి వరాలు ఇతరులకు హానికరంగా మారవచ్చు.

విశ్వాసులు తమకున్న ఆత్మవరాలనుబట్టి సహవాసాలలో తగిన బాధ్యతలు లేదా తగిన పరిచర్యలు నిర్వహించాలి. విశ్వాసులకు ఏ విషయంలో వరాలులేవో లేక ఏ విషయాలలో ప్రత్యేక సామర్థ్యంలేదో ఆ విషయాలలో వారికి పనులను అప్పగించవద్దు.

పెద్దలకు మాట్లాడే వరముండాలి, పరిచారకులకు సేవచేసే వరముండాలి.

పరిచర్యకు వెళ్ళే బృందాలు మరియు చిన్నచిన్న సహవాసాలలో వేరువేరు ఆత్మవరాలు కలిగిన సభ్యులుండాలి. ఒకే రకమైన వరాలు కలిగిన సభ్యులంతా ఒక చోట ఉండకుండా చూడండి.

విశ్వాసులు తమకు దేవుడిచ్చిన ఆత్మవరాలేమిటో గుర్తించడానికి వివిధ ఆత్మవరాలను ప్రదర్శించిన బైబిల్ వ్యక్తులతో తమను పోల్చుకోవడానికి సహాయంచేయండి. బైబిల్‌లోని వ్యక్తులలో ఎవరి సుగుణాలను లేదా సామర్థ్యాలను తాము అనుకరించాలనుకొంటున్నారో ఆ వ్యక్తులను గుర్తించడానికి సహాయంచేయండి వారిని గూర్చిన కథలుచెప్పి వారిలో ఎవరంటే ఎక్కువ ఇష్టమో, ఎవరిలా ఉండాలనుకొంటున్నారో ఎందకు వారిని అనుకరించాలని కోరుకొంటున్నారో అడగండి. క్రింద ఉదాహరనలివ్వబడ్డాయి.

**మనం అనుకరించదగిన బైబిల్‌లోని వ్యక్తులు**

**పరిచర్య :** యెరూషలేం గోడను తిరిగి కట్టడానికి ఉద్యమించిన వ్యక్తులు. నెహెమ్యా 3వ అధ్యాయం మరియు 6:15-16. (మీరు అలాంటివారే అనుకొంటున్నారా? లేక అలా ఉండాలని కోరుకొంటున్నారా?)

**ఇవ్వడం :** అబీగయీలు అవసరతలో ఉన్న దావీదు అనుచరులకు ధారాళంగా ఇచ్చినట్టుగా 1 సమూయేలు 25 (ఇవ్వడం గూర్చి మార్గదర్శక సూత్రాలను 1 కొరింథి 9వ అధ్యాయంలో చూడండి).

**ప్రోత్సాహం :** ఎఫెసి సంఘంలోని పెద్దలను పౌలు ప్రోత్సహించి హెచ్చరికతో కూడిన ఉపదేశమిచ్చినట్టుగా అపో.కా. 20:17-38.

**దయచూపించడం :** లూకా 10:30–35లోని మంచి సమరయునివలె. ఈ వరాన్ని ఉపయోగించడానికి మార్గదర్శక సూత్రాలను మత్తయి 25:31–46 మరియు అ॥కా॥ 6:1–7లో చూడండి.

**ప్రవచించడం :** దేవుని ప్రజలను ఆయన వద్దకు తిరిగి రమ్మని పిలుపునిస్తూ హృదయాలను కదిలించే సందేశాలనిచ్చిన యిర్మీయా వలె – యిర్మీయా 1వ అధ్యాయం. ఈ వరం యొక్క ముఖ్య ఉద్దేశమేమిటో 1 కొరింథి 14:3–4లో చూడండి.

**బోధించడం :** దేవుని ప్రజలకు ఎజ్రా ధర్మశాస్త్రాన్ని వివరించినట్టుగా. నెహెమ్యా 8వ అధ్యాయం. బోధించడం యొక్కనిజమైన ఉద్దేశమేమిటో ఎఫెసి 4:11–16లో చూడండి.

**నాయకత్వం :** (వినమ్రతతో కూడిన నాయకత్వం) ఇతరులు కూడా పరిచర్యలో పాల్గొనేలా మోషే చూపించిన నాయకత్వం యెహోషువా తన దళాలతో ప్రవర్తించిన విధానం : నిర్గమ 18:13–26 మరియు యెహోషువా 4–6.

**జ్ఞానముతో** కూడిన సలహాలనిచ్చి సొలొమోను వలె నడిపించడం. 1 రాజులు 3.

వివిధ విషయాలలో ఉన్న పరిజ్ఞానం (బుద్ధి) వాస్తవాలను తెలుసుకోవడానికి మరియు నిర్ధారణకు రావడానికి ఉపకరిస్తుంది. యెరూషలేం గోడలను పరీక్షించిన తర్వాత నెహెమ్యా నిర్ణయం తీసుకొన్నట్టుగా లేదా బెరయా వారు దేవుని వాక్యం చదివి చేసినట్టుగా. నెహెమ్యా 1:11–20 మరియు అ॥కా॥ 17:10–12.

**సహాయం :** అకుల మరియు ప్రిస్కిల్లలు పౌలు మరియు అపోల్లోలకు చేసినట్టుగా (అ॥కా॥ 18:1–5; 24–28).

**అపొస్తలులుగా వెళ్ళడం :** (పంపబడినవాడు, మిషనరీ) నీటి అడుగు భాగాన శిక్షణ పొందిన యోనావలె, పౌలు మరియు బర్నబాలవలె (అ॥కా॥ 13–14 అధ్యాయాలు) మిషనరీలు పాటించడానికి పౌలు సూచించిన మార్గదర్శక సూత్రాల కొరకు రోమా 5:20–21 చూడండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net